82)పాడి/మోహన

ప|| విభుడ వింతటికి వెరవుతో ననుగావు | అభయహస్తముతోడిఆదిమూలమా ||

చ|| పలులంపటాలచేత బాటువడి పాటువడి | అలసితి గావవే వోఆదిమూలమా |
చలమరి యితరసంసారభ్రాంతి జిక్కితి న- | న్నలరించి కావవే వోఆదిమూలమా ||

చ|| యెంతకైనా నాసలచే యేగేగి వేసరితి- | నంత కోప గావవే వోఆదిమూలమా |
సంతలచుట్టరికాల జడిసితి నిక గావు | అంతరాత్మ నాపాలిఆదిమూలమా ||

చ|| రంటదిప్పటింద్రియాల రవ్వైతి గావవే వో- | అంటినశ్రీవేంకటాద్రిఆదిమూలమా |

**************************************************************************************************



గెంటుక ముమ్మాటికిని నీకే శర- | ణంటి గావవేవో ఆదిమూలమా ||